


# మృత్యువు మరిచిపోయిన మనిషి

అందరూ మంచంచుట్టూ మూగేరు, కొడుకులు, కూతుళ్లు, మనవలు, మనవరాళ్లు, మునిమనవలు, మునిమనవరాళ్లు, ఇంకా తక్కిన బంధ జనం.

"ఇంక దించండర్రా కిందికి!" అన్నారు.

అరవై ఏళ్లు పై బడ్డ కొడుకులిద్దరు, నలభై ఏళ్లు పై బడ్డ మనవలిద్దరు, ఆ తొంభై ఏళ్ల పితామహుణ్ణి ఎంతో భక్తిశ్రద్ధలతో కిందికి దించేసేరు. "నారాయణ! నారాయణ! హరిహరీ!" అని భూనభోంతరాలూ దద్దరిల్లేటట్టు అరిచేరు. ఎవరి ముఖంలోనూ విచారం లేదు. అందరి ముఖాలలోనూ ఒక ఛాయ ఆనందమే వ్యక్తమయింది. ముఖాలలో శాంతి కనిపిస్తూంది. స్త్రీజనం ఏడుస్తున్నారు కాని అవి విచారబాష్పాలు కావు. దగ్గిర దగ్గిర ఒక శతాబ్దకాలం మానవ ప్రపంచంలో బ్రతికి, ఈ లోకాన్ని ఆఖరికి వదిలిపోతున్నందుకు ఒక మనిషికి వీడ్కోలు బాష్పాలు.

వారం రోజులయి ముసలాయనకి జబ్బు చేసింది. ఒంటిమీద తెలివి పోయింది. డాక్టరింక, గడియో క్షణమో అనగానే పై ఊళ్లలో ఉన్న కొడుకులూ,

కూతుళ్లకు, దగ్గిరి బంధువులకు టెలిగ్రాములు వెళ్లేయి. అందరు వచ్చేరు. వచ్చి నాలుగు రోజులయింది. అతని చావు కోసం నాలుగు రోజులయి కాచుకు కూర్చున్నారు. అందరు ఉద్యోగాలు చేసుకుంటున్నవాళ్లే అవటంవల్ల, వారం, పది రోజుల చొప్పున సెలవులు తీసుకొని వచ్చేరు. కాని, వెంటనే చచ్చిపోతాడనుకున్న వాడు నాలుగు రోజులైనా చావలేదు.

అతడు చావగానే కాల్చడానికి, ఘనంగా అంత్య క్రియలు జరపడానికి ఏర్పాట్లు భారీఎత్తున జరిగేయి. ఇంక మిగిలినదల్లా అతడు చావడమే! అతడి చావు కోసం అందరూ ఆత్రంగా నిరీక్షిస్తున్నారు. ఆ నిరీక్షణ ఈ నాటిది కాదు, ఇరవై ఏళ్లనాటిది. ముసలాయనకూడా ఇరవై ఏళ్లనించి కోరుకుంటున్నది చావే. అతడు చస్తే అందరూ ఒక చోటచేరి పితామహుడైన అతడికి ఒక పర్వంలా శ్రద్ధాంజలి ఘటిస్తామని బంధుకోటి కోరిక. ఆ నాటినుంచి అతడంటే అంత ఆప్యాయత, గౌరవం, ప్రేమ వారిలో ఉన్నాయి. ఎందుకంటే అతడు వారిని వృద్ధి లోకి తేవడానికి చెయ్యని త్యాగమే లేదు ఆ నాడు.

ఈ నాలుగు రోజులయి ఇదుగో ఇక సరి అనుకోడం, మళ్లా ఆ ముసలిప్రాణం నిలబడడం జరుగుతూ వచ్చేయి. సెలవు చాలని బంధువులు ఆత్రత కనబరి చేరు. ఆలస్యమయినకొద్దీ అంత్యసమయంలో ఉండే అవకాశం ఉండదుకదా అని. సెలవు దొరకడం కష్టం. అంత దూరాభారంనించి, ఆదరాబాదరాగా, వ్యయప్రయాసలకోర్చి వచ్చేరు. తీరా ముసలాయన చావకపోతే అంతా వృథాప్రయాస అవుతుంది. తిరిగి ఊళ్లకు పోయాక టెలిగ్రాంలు పిళ్ళు ఇవ్వలేరు, ఇచ్చినా వాళ్ళు రాలేరు.

ఆఖరికెలాగయితేనేం కిందకి దించేసేరు. నలభై ఏళ్లు పైబడ్డ కూతుళ్లు ఏడుస్తూ ఉంటే ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఓదార్చేరు. "ఎందుకేడుస్తారే. . మహానుభావుడు... తిన్నగా వైకుంఠానికే పోతున్నాడు. ఇవాళ ఏకాదశి! మనిషన్నాక చావు రాకమానుతుందా! తొంభై ఏళ్లు బతికేడు. . . ఒకటా, రెండా. . !" పైన వరండాలో బీడీలు కాలుస్తూ ఇద్దరు బుగతలు అనుకుంటున్నారు. "ఒకవయసు దాటేక బతకడం, బతికేవాడికి బాధ, వాడికి చాకిరీచేసేవాళ్లకి బాధ. . . ఇరవై ఏళ్లబట్టి, ఈ ముసలాడు ఇదుగో చస్తాడు, అదుగో చస్తాడు అనుకుంటూనే ఉన్నాం. . అలా రోజులూ, నెలలూ, ఏళ్ళూ గడిచి పోతూనే ఉన్నాయి. కూతురు కామాక్షి దగ్గిరుండి సేవచెయ్యబట్టి కాని. . ఎవరయ్యా పడతారు బాధలు!" అది విన్న ఒక విధవావిడ అందుకుంది. "బాధేమిటి, ఎవరిని బాధ పెట్టేడు ముసలాడు? వారం రోజులు కిందటి వరకూ టింగురంగా అని లేచి తిరిగేవాడే! ఒక కన్ను దృష్టి తగ్గిందా? చెముడా? ఏమీ లేదు! చేతికర్ర వాడేవాడు ఊతకి. . . నూతిలోంచి చేదడు నీళ్లు స్వంతంగా తోడి, పోసుకొని మరీ దేవీపూజ చేసేవాడే రోజూనూ. . ."

అదీ నిజమే. రోజురోజుకి కుర్రాడయ్యేడు కాని ముసలాడవలేదు. కొడుకులూ, కూతుళ్లూ ముసలాళ్లయి పోయేరు. కొంతకాలం క్రితం ఒక కొడుకు కలరా వచ్చి చచ్చిపోయేడు. ఇద్దరు మనవలు అకాలంగా

## కన్నవారికోసం సర్వం త్యాగంచేసి, లేమిని దగ్గరకు రానీకుండా ఘనంగా బ్రతికి, జాతి మాణిక్యంలా ప్రకాశించి, కాల్రకమాన వేదాంతి అయి, ఋషిగా భాసించిన వ్యక్తిని చూస్తే మృత్యువుకూ భయమేమో! ఒక్క పట్టాన దగ్గరకు రాదు! తన సంతతే తన మృత్యువును కోరి....శపిస్తే!!

మృత్యువు వాతన పడ్డారు. ఇలా ఎన్నో తుఫానులు, వరదలు ఆ కుటుంబంలో వచ్చేయి. రెమ్మల్లా అప్పటప్పటా అందులో కుటుంబంలోని ఒకరూ ఒకరూ కొట్టుకపోయేరు. కాని ముసలాయన చెక్కు చెదర లేదు. తన కళ్లముందు, తన సంతతి నాశనం కావడం, తాను కళ్లారా చూడవలసి వస్తూందే అని, చావు కోసం ప్రతి రోజూ దేవుణ్ణి ప్రార్థించేడు. ఈ ముసలిఘటం పోతేనేగాని, కుటుంబంలోని తక్కిన వాళ్లకి మంచి జరగదని శాపనార్థాలు పెట్టినవాళ్ళూ ఉన్నారు. అతడికీ చావాలని డెబ్బయి ఏళ్లు పైబడిన దాదిగా ఉంది. 'ముసలాయన ఇదుగో పోతాడు, పోతే మంచిది' అని మనసులో కుటుంబంలోని ప్రతి వ్యక్తీ అనుకుంటూనే ఉన్నాడు. కాని చావే చల్లని చూపు చూడలేదు. విషం తిని చచ్చిపోలేడు కదా. . . లేదా విషం ఇచ్చి చంపలేరు కదా. . . చావుకోసం ప్రార్థిస్తూ రోజులు గడపడం కన్న మరో మార్గం లేకపోయింది.

ఆ శుభసమయం ఇప్పుడు, ఇన్నేళ్లకి, ఈ రోజున వచ్చింది.

గంగాజలం తెచ్చి ముసలాయన నోట్లో పోసి అందరూ గొల్లున ఏడ్చేరు. స్త్రీలు గుండెలు బాదుకుంటూ ఏడ్చేరు. ఇల్లంతా శోకనాదాలతో నిండింది.

ఆ శోకనాదాలకి, ఆ కన్నీళ్లకి మనసు కరిగిన జీవుడు, పోబోయి మరి ముందుకు పోలేక, వెనకకు తిరిగివచ్చి బొందిలో ప్రవేశించాడా అన్నట్టు, ముసలాయన కనురెప్పలొక్కసారి టపటపా కొట్టు కున్నాయి. తల ఊగింది. చేతులు కదిలేయి.

అతడు కళ్లు తెరిచి, అందరివేపూ చూసి, నేలకి చేతులాన్చి మెల్లిగా లేచి కూర్చున్నాడు.

ఒక్కసారిగా, మాటనొక్కి ఆపినట్టు ఏడుపులు, పెడబొబ్బలు ఆగిపోయేయి. అందరూ భయంతోను, ఆశ్చర్యంతోను కొయ్యబారిపోయేరు. ముసలాడు దెయ్యమై కూర్చున్నాడేమో అని అనుకున్నారు. కాని దెయ్యం కాదని వెంటనే రుజువయింది. "సోములూ! దాహం వేస్తూంది. . . కాసిన్ని మంచినీళ్లియ్యి!" అని ముసలాడు గొణిగేడు.

అంతే. మందులివ్వడం మళ్లా ఆరంభించవలసి వచ్చింది. రెండు రోజులలో అతడు మామూలు మనిషయి పోయేడు. కాషాయబట్టలు కట్టుకొని దేవీపూజ చేసేడుకూడా.

కాని ఇంట్లో ఎందుకో ఎవ్వరిలోనూ ఆనందం లేదు. ఏదో అత్యంత విచారకరమైన పని జరిగినట్టు అందరూ ఖిన్నులై ఉన్నారు. ముసలాయన ఒక విధంగా తమ్మందరిని మోసం చేసినట్టుగా అందరూ భావించేరు.

గుసగుసలు ఆరంభమయేయి. "చస్తాడు పీడా విరగడౌతుంది అనుకున్నాం. హరీ అన్న ప్రాణం మళ్లా రావడం ఏమిటి సోమిదేవమ్మా! ఇది మంచికి జరగలేదు సుమా!" "అందరి చావూ చూడందే వీడి పీనుగ కదల్దే!" అన్న దొక వితంతువు. కలకత్తా నించి వచ్చిన పిసనారి అల్లుడున్నాడు. "ఇంత డబ్బు తగలేసి కలకత్తానించి వచ్చేనే. . . భీష్ముడులాటివాడు కదా. . . అంత్యక్రియలు కళ్లారా చూద్దాం అని. . . గుండులా లేచి కూర్చున్నాడయ్యా ముసలిముండా కొడుకు!"

ఇంక అందరూ తిరుగు ప్రయాణానికి సిద్ధమయేరు రెండు దినాలయేక. ఆ రోజు ఉదయం ముసలాయన పెద్దకూతురు కామాక్షమ్మకి ఒక్కసారిగా వాతం కమ్ముకువచ్చి, ఒళ్లు చల్లబడిపోయింది. డాక్టరు వచ్చి ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. గంట సేపట్లో ఆమె ప్రాణాలు పోయేయి. ఆమె యాభై ఏళ్ల ముత్తయిదువ. భర్త ఆ ఊళ్లోనే భూకామందు. కొడుకు లిద్దరూ యూనివర్సిటీలో లెక్చరర్లు. ఆ కుటుంబంలో ఆమె కత్యంత గౌరవస్థానం ఉంది.

అందరూ గొల్లుమన్నారు. ఆమె భర్త ఆమె శవం మీదపడి ఏడ్చేడు. "ఈ ముసలికాలంలో నా కింక దిక్కెవరు కామాక్షీ!" అని ఏడ్చే అతణ్ణి చూసి అందరూ ఏడ్చేరు.

ముసలాయనకి నోటంట మాట రాలేదు. కుర్చీలో శిలాప్రతిమలా కూర్చొని కన్నీళ్లు కార్చడం తప్ప, ఏమీ చెయ్యలేకపోయేడు. తనకి రావలిసినచావు తన కూతురుని పొట్టబెట్టుకుంది. తాను మరణించి ఉంటే అందరూ ఆనందించి ఉందురు. పర్వం చేసుకొని ఉందురు. తానూ ఎంతో ధన్యుడయి ఉండును. కాని ఎవరు బ్రతికుండాలని అందరూ కోరుకున్నారో, ఎవరిచావు కుటుంబంలో అత్యంత విచారకరమో, ఆ కామాక్షి చచ్చిపోయింది.

ఒక పక్క కామాక్షిచావుకి ఏడుస్తూనే అందరూ ముసలాయనని ఆడిపోసుకున్నారు. "ఈ ముసలిపీనుగ అందరి చావూ చూస్తాడర్రోయి! వీడు చస్తాడని సంబరపడితే, పచ్చగా పసుపుకుంకుమతోను, ధన ధాన్యాలతోను కళకళలాడే మహాలక్ష్మిలాంటి ఇల్లాలిని పొట్టపెట్టుకున్నాడర్రోయి. . .!" "చచ్చేదనుకున్న ముసలాడు లేచి కూర్చుంటే బెడిసికొట్టక ఏమవుతుందర్రా!"

ముసలాయనకి చెవులున్నాయి. . . కళ్లున్నాయి. అంతా వింటున్నాడు, చూస్తున్నాడు. తాను చేస్ిన అపరాధం ఇంకా బ్రతికి ఉండడం. తనకు బ్రతకాల్ని

యం. వి. రమణారావు

మాట్లాడించిన డైలాగులు అంత బాగాలేవు. ఒక చోట సీత విమలను 'నువ్వు' అని సంబోధించినప్పుడు దానికి సమాధానంగా విమల "దయచేసి నన్ను మన్నించండి" అంటుంది. ఆ మాటలు నిజానికి చాల అసహ్యాన్ని కలిగించాయి. ఏ స్త్రీకూడా తనను తాను డబ్బాలా తగడుకోదు. కానీ ఆశ్చర్యపోతుంది. అది ఆమె పైకి అనకుండా ఉంటే బాగుండేది.

రెండు: విమల సుందరంతో అన్నమాటలు తెలుగులో మాట్లాడి 'మీకు పేవంొస్తుందా' అని యింగ్లీషులో మాట్లాడటానికి తగినంత కారణం కనిపించలేదు. అది చదువురాని సీతముందు తన గొప్ప ప్రదర్శించుకోవటానికి మాత్రమే అవుతుంది.

దానికి సీత సమాధానంగా "ఏం మీ మాటలు ఇంగ్లీషులో మాట్లాడుకుంటున్నారేం 'నేను' వినకూడదా?" అనటం న్యాయంగా ఉంది.

మూడు: విమల సీతను "ముందిక్కడనుండి శీఘ్రంగా వెళ్ళిపోండి" అంటుంది. తను ఆ ఇంటికి కొత్త. అలా అంత అధికారంగా వెళ్ళమనటం అంత బాగులేదు. దానికి సీతకు తగినట్లు సమాధానం చెప్పాల్సింది.

—పి. శ్యామల ( హైదరాబాద్ )

• • •

ప్రఖ్యాత చిత్రకారుడు బాపుగారి కుంచెనుండి జాలువారినవ్వించే కార్టూను ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే పాఠకలోకానికి 19—2—69 సంచికలోని 'సింగారుల వయ్యారం' అత్యంత ఆనందాన్ని కలిగించాయి! కార్టూన్ చూసిన వెంటనేకాక, 15 నిమిషాలు ఆలోచించిన తరవాతనే నిజమైన నవ్వు పుట్టించే సామర్థ్యం బాపుగారి దనటంలో సందేహం లేదు.

—సి.హెచ్. ఎస్. ఎస్. పాత్రో ( విజయనగరం—1 )

• • •

19—2—69 ఆంధ్రప్రభ చూడముచ్చటగా ఉన్నది. అందులోని ఒక్కొక్క కథ ఒక్కొక్క ముత్యంలాగా ఉన్నది. 'బాలజవాన్' అనే ఫోటో కథ బాగున్నది.

మాలతీచందూర్‌గారి జవాబులు తియ్యతియ్యగాను, పుల్లపుల్లగాను వాళ్ళవాళ్ళ ప్రశ్నలకి తగ్గట్టుగా ఉంటున్నాయి. 'బాలప్రభ' చాల ఉత్సాహంగా నడుస్తూంది. ఆ హాస్యాలు పిల్లలకి హాస్యంగాకూడ పనికి వస్తూంది. మొత్తానికి ప్రభ సర్వతోముఖంగా ఆబాల గోపాలాన్ని ఉవ్విళ్ళూరించి ఆనందసాగరంలో మునిగేలుస్తుంది. ఎందుకనో ప్రభ పుట్టిన దగ్గిర

# ఉత్తరాలు

(2 వ పేజీ తరువాయి)

నుంచి నాకు బాల్యస్నేహితురాలు. ఇప్పటివరకు వారం తప్పకుండా చదివేవారిలో నేను ఒకరైను.

—శ్రీమతి సత్యం ( మద్రాసు—4 )

• • •

ప్రభ వారపత్రికలో ముఖ్యంగా చెప్పవలసినది 'కొత్త పుస్తకాలు' శీర్షికకింద కొ.కు. వారు వ్రాస్తున్న సమీక్షలు. ప్రభ అంతా ఒక ఎత్తు. ఆఖరుపేజీ ఒక్కటే ఒక ఎత్తు. అవి చదువుతూంటే నేనుకూడా ఒక రచయితనై ఆయనచే సమీక్షకు గురికావాలని అనిపించుతూంది.

—బి. భ్రమరాంబ ( సామర్లకోట )

• • •

12—2—69 ప్రభ చక్కని కథలతో. అందాలొలికించే రంగురంగుల చిత్రాలతో చూడముచ్చటగా ఉంది కొత్తగా మొదలిడిన 'చిగురాకులు' సీరియల్ పాఠకుల హృదయాలను దోచుకుందనటంలో అతిశయోక్తి లేదు. 'వింతలు—విడ్డూరాలు', 'మాణిక్యవీణ', 'ప్రపంచంపోకడ' శీర్షికలు విడువకుండా చదవాలనే కుతూహలాన్నిస్తున్నాయి.

—కరణం శివానందరావు ( టెక్కలి )

• • •

ఈ వారం 'సప్తస్వరాలు' హీరో, నిర్మాత అయిన కాంతారావుగారి ముఖచిత్రంతో మన ప్రభ దేదీవ్యమానంగా వెలిగిపోతూంది. ప్రభ తీయగానే మనల్ని ఆకట్టుకునేది ముఖ్యంగా 'వింతలు—విడ్డూరాలు'. పాఠకుల కోరికమీద వాటి సంఖ్యను పెంచి మమ్మల్ని చాలా ఆనందపరుస్తున్నారు. ఇక సీరియల్స్. నండూరి వారి 'మనిషి' నూతన పోకడతో నడుస్తున్నది. బుజ్జాయిగారి బొమ్మలకథ 'భైరవ్' పిల్లలకు చక్కటి ఆకర్షణగా ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ వారం ప్రభ అత్యద్భుతం.

—కె. రవీంద్రప్రసాద్ ( అంగలకుదురు )

• • •

19—2—69 వ తేదీనాటి ప్రభ మా అభిమాన నటీమణి 'జయలలిత' ముఖచిత్రంతో మమ్మల్ని ఆనందపరిచింది. కృష్ణప్రియగారి 'ప్రేమ నిజంగా గుడ్డిదా?' కథలోవలె రాగిణివంటి స్త్రీలు అనేకులు గోపీనాథరావువంటి వారిచేత మోసగింపబడడం కద్దు.

పిల్లలు సరియైన శిక్షణ లేకపోతే వక్రమార్గాన పడతారు' అని ఆకొండి వెంకటరత్నంగారు తమ 'కోరని ముఖారిరాగం' కథలోని బాబి పాత్రద్వారా చక్కగా నిరూపించగలిగారు.

ఇల్లిందల సరస్వతీదేవి గారి 'వికసించిన మానవత్వము, ఉద్రేకించిన మనసు' కథకూడా మొత్తంమీద పాఠకుల మనసునకు హత్తుకుపోయే విధంగా ఉంది.

—సముయమంతుల సత్యనారాయణ ( పిఠాపురం )

• • •

ఈ వారం 'జయలలిత' ముఖచిత్రం అత్యంత రామణీయకంగా యుండి, రోజురోజుకు ప్రభ మా హృదయాల్ని అయస్కాంతములా ఆకర్షిస్తూంది. ఎప్పుడెప్పుడు వారం వస్తుందా, ఎప్పుడెప్పుడు ప్రభ వస్తుందా అంటూ నిరీక్షణతో కాలం గడపాల్సి వస్తూంది. నిరీక్షణలోనే ఆనందంకూడా ఉందని అనుభవపూర్వకంగా తెలుసుకొన్న రహస్యం.

ఇక కథలలో 'ప్రేమ నిజంగా గుడ్డిదా?', 'కోరని ముఖారి రాగం' చాల బాపున్నాయి. బిడ్డల శిక్షణ సక్రమంగా లేనప్పుడు వారు పట్టి బడుద్దాయిలుగా తయారయి, తల్లితండ్రులనే శిక్షిస్తుంది. అంతేకాక బిడ్డల మనస్తత్వాన్ని అర్థం చేసికొని మసలుకోవాల్సిన బాధ్యత ఎంతైనా తల్లిదండ్రులపట్ల ఉంది. ఈ రహస్యాన్ని రచయిత చక్కగా చిత్రీకరించారు.

—రాళ్ళపాటి కన్నాడిస్వామి ( అనంతపూర్—2 )

• • •

ఈ వారం ప్రభ ( 19—2—69 ) లోని 'సంపాదకీయం' ఉత్తేజం కలిగించింది. 'విజ్ఞానవేదిక', బుజ్జాయిగారి బొమ్మల సీరియల్ బాగుంటున్నాయి. కొత్త సీరియల్ 'చిగురకులు' మొదటి సంచికలోనే ఉత్కంఠతో నడిచింది. లోగడ 'సరళీస్వరాలు' వంటి ఉత్తమ రచనను అందించి, మళ్ళీ ఇన్నాళ్ళకు 'చిగురాకులు' అందించారు సుశీలాదేవి.

—ఎ. ఎస్. వి. ఎల్. నరసింహాచార్యులు ( మైసూరు—4 )

• • •

శ్రీ కోటేశ్వరశర్మగారి 'శ్రీకాకుళంలో దేవాలయాలు' వ్యాసం బాగుంది. కాని వ్యాసంలో కొన్ని తప్పులున్నాయి. శ్రీ శర్మగారు వ్రాసిన శ్రీకాకూళం ఇంకొకటి. అది ఆంధ్ర మహావిష్ణువు పాలించిన శ్రీకాకూళం కాని వ్యాసంలో పేర్కొనిన పట్టణం పేరు శ్రీకాకూళం కాదు శ్రీకాకూళం అని గమనింప ప్రార్థన. మరియు శ్రీ బలరాముడు ప్రతిష్ఠించిన ఆలయములలో ఒకదాని పేరు 'గంప' అని వ్రాశారు. కాని, దాని అసలుపేరు 'గుంప' అని గమనింప ప్రార్థన.

—వోలేటి శ్రీనివాసరావ్ భావ్ ( బొబ్బిలి )

• • •

ప్రేమ పవిత్రమైంది. దానికి కులం, మతం, జాతి, భాష, దేశాలతో సంబంధం లేదు. ఎప్పుడు? ఎందుకు? ఎవరిమీద ప్రేమ కల్గుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి మచ్చుతునక ప్రభ లోని శ్రీ కన్నే ప్రభాకర గోపాలరావుగారి 'భాసీసుందరి' కథ.

—ఎ. ఎ. స్వామి ( కరీమ్‌నగర్ ) ★

---

కదా! ఈ గర్భశోకం తను మాత్రం భరించగలడా. ఎందుకా దేవుడు తనకు ఆయుష్షు ఇచ్చింది.? తను కాటికి కాళ్ళు చాచి. తన చేతులతో పెంచి పెద్ద చేసేడు. వారికోసం తన సర్వస్వం త్యాగం చేసేడు. వారి అన్నిటి దగ్గిరికి రాకుండా ఘనంగా బతికేడు. జాతిలో మేలు మాణిక్యంలా ప్రకాశించేడు. కాలక్రమాన పెరిగాడు, ముసలి అయి, ఇలాచేస్తూలా భాసిల్లేడు. కాని. . . జీవితం ఏ వాడో, అలా అంతమై ఉంటే ఎంత బావుణ్ణు చావు, చల్లని తనదృష్టివి, తనమీద సారించిఉంటే ఈమహాదుఃఖంచూసి, అనుభవించే తక్కిన తన సంతతికి వేదన కలిగించే అవకాశం ఉండకపోనుకదా భగవాన్! తన పాదధూళి తలమీద జల్లుకొనే తన సంతతే తననిప్పుడు శపిస్తున్నారు! ఈ శాపం ప్రభావంవల్లనన్నా చావు తనకి వస్తే ఎంత బావుణ్ను! గుండె కొట్టుకొని ఏడ్చేడు ముసలాయన, మృత్యువు కోసం ఎలుగెత్తి!

కాని మృత్యువు అతణ్ణి మరిచింది! ★